18వ వసంతంలోకి
# సూర్య
## అన్నమయ్య
గురువారం 20 మార్చి 2025 : పేజీలు 8



# కూటమి ప్రభుత్వంలోనైనా చేనేత బ్రతుకులు మారేనా..!

- ఉచిత విద్యుత్ హామీతో కాస్త ఉపశమనం
- నీరుగట్టువారిపల్లె పట్టుచీరలకు బ్రాండ్ ఇమేజ్ దక్కేనా...!

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగం తరువాత ఎక్కువమంది ఆధారపడి జీవిస్తున్న చేనేత రంగం తిరిగి గాడిన పడుతుందా,కూటమి ప్రభుత్వం లోనైనా చేనేతల బ్రతుకులు మారుతాయా అని ఆ రంగంపై ఆధారపడిన కార్మికులు భావిస్తున్నారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం, నీరుగట్టువారిపల్లి పట్టుచీరలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.దీంతో నీరుగట్టువారిపల్లి సిల్క్ టౌనుగా ప్రసిద్ధిగాంచింది.గత వైకాపా ప్రభుత్వం నేతన్న నేస్తం ద్వారా ఏటా రూ.24 వేలు అందజేసింది.అయితే అదికొందరికి మాత్రమే వర్తించడం,ముడిసరుకులు ధరలు అమాంతం పెరిగిపోవడంతో చేనేత రంగం కుదుపునకు లోనయింది.యువగళం పాదయాత్రలో ప్రస్తుత మంత్రి నారా లోకేష్ మదనపల్లి, ధర్మవరం, మంగళగిరిలలో ఏర్పాటు చేసిన చేనేతల ఆత్మీయ సదస్సుల్లో చేనేత కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకుని చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.అందులో భాగంగానే ఇటీవల జరిగిన మంత్రిమండలి సమావేశంలో చేతిమగ్గం ఉన్న వారికి 200 యూనిట్లు,పవర్ లూమ్స్ ఉన్నవారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని తీర్మానించింది.



మిగతా 2లో




# అంధకారంలో ఊటుకూరు

- ఎప్పుడు ఉంటుందో.. ఎప్పుడు పోతుందో...
- రాత్రి అయితే ఓవైపు చీకటి - మరోవైపు వెలుగు
- చీకట్లో అవస్థలు పడుతున్న విద్యార్థులు, ప్రజలు

**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్:** ప్రస్తుత వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రత కారణంగా ఎండలు మండిపోతున్నాయి. గాలులు కూడా వేడిగా వేస్తున్నాయి. ఇటువంటి తరుణంలో ప్రజలు ఇళ్లకే పరిమితమై ఫ్యాన్లు, ఏసీలు ఉపయోగిస్తూ ఉంటారు. కొద్దిసేపు కరెంటు లేకపోయినా ఉడికి పోతారు. అలాంటిది రాజంపేట మండలం ఊటుకూరు గ్రామంలో ఎప్పుడు కరెంటు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియకుండా ఉంది. ఇదేమని విద్యుత్ అధికారులను అడిగితే ప్రస్తుతం ప్రతి ఒక్కరు ఏసీలు ఉపయోగిస్తున్న కారణంగా అధిక లోడు వల్ల ట్రాన్స్ఫార్మర్ ట్రిప్ అయ్యుంటుంది అని చెప్పి ఒక ఫీజు వేసి వెళ్ళిపోతారు అది కాసేపటికి పోతుంది. మరల అదే సమస్య... పగలైతే ఏదో రకంగా గడిపేసిన రాత్రిళ్ళు 7:30 - 8 ప్రాంతంలో కరెంటు పోయి మరుసటి రోజు తెల్లవారు తర్వాత కరెంటు వస్తే ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే భయంకరంగా ఉంటుంది. అలాంటిది గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో ఇదే సమస్య తలెత్తుతోంది. రాత్రి ఎప్పుడో పోయి తెల్లవారిన వరకు రాదు. సమస్య పరిష్కారానికి విద్యుత్ అధికారులకు సంప్రదిస్తే సరైన సమాధానం, పరిష్కారం రెండు ఉండవు. దీంతో రాత్రుల్లో కరెంటు లేక ఉక్కపోతతో ప్రజలు తీవ్ర వస్తులు పడుతున్నారు. ఈ ఉక్కపోతతో పాటు రాత్రులు కరెంటు లేకపోవడంతో ఏ పురుగు పుట్రా ఇంట్లోకి చరబడుతుందో, ఆరుబయట చిన్న పిల్లలు ఉంటారు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని భయాందోళన చెందుతున్నారు. అలాగని గ్రామంలో మొత్తం కరెంట్ సరఫరా ఆగిపోదు.. ఓ ప్రాంతంలో కరెంటు ఉంటే మరో ప్రాంతంలో ఉండదు. వాళ్లకు ఉంది మాకు ఎందుకు లేదు అని కరెంటు లేని వాళ్ళు తీవ్ర మనోవేదన కు గురవుతున్నారు. ఇవన్నీ పక్కన పెడితే ప్రధానంగా ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. పిల్లలు పగలంతా పరీక్షలు రాసి వచ్చి రాత్రిపూటనో తెల్లవారుజామునో చదువుకుంటూ

మిగతా 2లో

# పండుగ వాతావరణంలో మంత్రి జన్మదిన వేడుకలు



**రాయచోటి/లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రవాణా, క్రీడలు,యువజన శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిల జన్మదిన వేడుకలను అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలో మాజీ ఎంపీటీసీ, టిడిపి నాయకులు యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణం నిర్వహించారు. వారి జన్మదిన వేడుకలు పురస్కరించు కొని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో పాటు వైద్యాధికారుల తో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో యువత టిడిపి నాయకులు అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం గావించారు. సుమారుగా 120 మందికి పైబడి రక్తదానం చేశారు. అదేవిధంగా కేక్ కటింగ్ నిర్వహించి

మిగతా 2లో



# రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

## -కలెక్టర్ శ్రీధర్ చమకూరి

**గాలివీడు,మేజర్ న్యూస్:** రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతం చెయ్యాలని అన్నమయ్య కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు.బుధవారం గాలివీడు మండలం పందికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని బత్తినవాండ్లపల్లెలో సర్వే నంబర్ 106 లో రైతు బి.ఇరగం రెడ్డి, బి.వెంకటరమణారెడ్డికి చెందిన 75 సెంట్ల భూమిలో జరుగుతున్న రీసర్వేను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎన్నివేల ఎకరాలు ఉన్నాయి, అందులో డ్రైలాండ్, వెట్ ల్యాండ్ విస్తీర్ణం ఎంత, రీసర్వే ఎప్పుడు మొదలు పెట్టారు, ఎన్ని టీములు సర్వే చేస్తున్నాయి, ఇప్పటివరకు ఎన్ని ఎకరాల్లో రీసర్వే చేశారు, ఇంకెంత చెయ్యాలి తదితర వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.సదరు గ్రామంలో రీసర్వే చెయ్యాల్సిన భూములు,పూర్తి చేసిన వివరాలు తహసీల్దార్ భాగ్యలత వివరించారు. రీసర్వే ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.ప్రభుత్వ భూములు,పట్టా భూములు,తదితరాలను పక్కాగా సర్వే చెయ్యాలని చెప్పారు.ఏరోజుకారోజు వెక్టరైజేషన్ పూర్తి చెయ్యాలని సూచించారు.ఈసందర్భంగా అక్కడి రైతులతో సర్వే ప్రక్రియపై ముఖాముఖి మాట్లాడారు.వారికున్న విస్తీర్ణం,సర్వే చేసిన కొలతలు సరిపోతున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో తాసీల్దార్ భాగ్యలత, ఆర్.ఐ బాలజీ, మండల సర్వేయర్ మురళీ,తదితరులు పాల్గొన్నారు.



సూర్య

గురువారం
20 మార్చి 2025



## వేసవిలో తాగు నీరు సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### -జిల్లా పంచాయతీ అధికారి. మస్తాన్ వల్లి

**నందలూరు మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు తో జిల్లా పంచాయతీ అధికారి మస్తాన్ వల్లి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఎక్కడ తాగునీరు ఇబ్బందులు కలుగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి లకు సూచనలు జారీ చేశారు. అలాగే ఇంటి పన్నుల వసూళ్లల నిర్వహణ అనే అంశాల గురించి కార్యదర్శులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ యన్. సునీల్ కుమార్, నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, నాగిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్, నందలూరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఇతర పంచాయతీల కార్యదర్శులు అందరూ హాజరయ్యారు.

### ముఖ్యమంత్రి ఆదేశాలపై ఇంతటి నిర్లక్ష్యమా

## చిట్వేలలో కనిపించని స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ తో రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతఅధికారులు అనేక రకమైన కార్యక్రమాలను అమలు చేస్తూ పాలనాపరంగా సరైన నిర్ణయాలు తీసుకుంటూ ఉంటే చిట్వేలి మండల కొంతమంది అధికారులకు వారి ఆదేశాల పాటించాలని కనీస జ్ఞానం కూడా లేదు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి నెల మూడవ శనివారం కార్యక్రమంలో పాల్గొని అధికారులను పాల్గొనమని ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొంతమంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక విజన్ తో దేశంలోనే ముఖ్యమైన రాష్ట్రంగా ప్రథమ స్థానంలో నిలపాలని ముఖ్యమంత్రి ప్రయత్నం కానీ అధికారుల సరైన ప్రోత్సాహం లేకపోతే ఆయన ఆశయాలకు ఆలోచనలకు రాష్ట్ర అభివృద్ధి చెందే దానికి ఆటంకం కలుగుతుంది మండలంలోఎంపీడీవో కార్యక్రమం పట్ల నిబద్ధతగా వ్యవహరిస్తూ ఉన్నప్పటికీ మిగతా మండల అధికారులు కానీ ఈ కార్యక్రమానికి సరైన విధంగా ప్రోత్సాహం ఇవ్వకపోగా ఆ కార్యక్రమంలో పాల్గొనకుండా ఉండడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు చర్చించుకుంటున్నారు చిట్వేలి మండలానికి అంబేద్కర్ సర్కిల్ కు మధ్యలో కళ్యాణ మండపానికి పరిసర ప్రాంతాలలో భారీ స్థాయిలో ప్లాస్టిక్ నిలువ ఉన్నప్పటికీ అటు సైడ్ అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం విమర్శలకు తావిస్తుంది ప్లాస్టిక్ రహిత చిట్వేలుగా నామకరణం చేశామని ప్లాస్టిక్ వాడకని తగ్గించేందుకు ప్రజలలో అవగాహన కల్పిస్తామని కచ్చితంగా ఈ వారం దానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నామని పత్రికా ప్రకటనలు మాత్రమే ఇచ్చారు వాస్తవం ప్లాస్టిక్ మెయిన్ రోడ్డు దగ్గరలో ప్రజలు భారీ స్థాయిలో సంచరించే ప్రాంతంలో ఉన్నప్పటికీ వారు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు ప్రజలు నిత్యం సంచరించే విఆర్వో కార్యాలయం ఎదురుగా చెత్త ఉన్నప్పటికీ కూడా పట్టించుకోకపోవడం అసలు ఈ కార్యక్రమం పట్ల రెవెన్యూ అధికారులకు అవగాహన ఉందా లేదా అనే విమర్శలు కూడా ఉన్నాయి వీఆర్వోలు చిట్వేలలో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని సచివాలయాలకు దూరమవుతున్నారని అపవాది కూడా ఉంది ఎక్కువ కాలం ఈ కార్యాలయంలోనే ఉన్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు అలాగే ఎంఈఓ కార్యాలయ పరిసరాలు తాసిల్దార్ కార్యాలయం పరిసరాలు వెనక భాగం అపరిశుభ్రతకు మారుపేరుగా ఉంది సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు భాగం కూడా ప్లాస్టిక్ కనబడుతూ ఉన్నప్పటికీ సబ్ రిజిస్టర్ కనీసం పట్టించుకోకపోవడం ఇంతవరకు సమంజసం అని ప్రజలు తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ చిట్వేలలో ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలలే కి చురుగ్గా తీసుకుపోవడంలో అధికారులు చొరవ చూపడం లేదని ఇది చాలా బాధాకరమని కచ్చితంగా అధికారులు తక్షణమే ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను కచ్చితంగా పాటించే విధంగా జిల్లా అధికారులు చొరవ చూపి చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు







## పండుగ వాతావరణంలో మంత్రి జన్మదిన వేడుకలు



(మొదటి పేజీ తరువాయి) సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మదన్మోహన్ మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు ఆరాధ్య దైవంగా భావించే మండిపల్లి సోదరుల జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. వారు చేసే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో అనంతపురం గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా వారికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ రక్తదాన శిబిరంలో మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రక్తదానం చేయడం జరిగిందన్నారు. రక్తదానం చేసిన దాతలకు మండల టిడిపి నాయకులు, మదన్మోహన్ ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందించారు.

## అంధకారంలో ఊటుకూరు

(మొదటి పేజీ తరువాయి)ఉంటారు. ఇలాంటి సమయంలో ఇళ్లల్లో కరెంటు లేకపోతే వారు ఏవిధంగా చదువుకుంటారు. ఎలా ప్రశాంతంగా నిద్రపోతారు. ఓ పక్క చదువుకోలేక, మరోపక్క రాత్రుల్లో సరైన నిద్ర లేక పదవ తరగతి విద్యార్థులు పరీక్ష హాల్లో సతమతమవుతూ పరీక్షలు రాస్తున్నారు. ఇలాంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే విద్యుత్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ సమస్యల గురించి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళితే అధికలోడు వల్ల ఇలా జరుగుతోంది అని సమాధానం చెబుతున్నారు. సరే.. అధిక లోడ్ వల్లే జరుగుతుంది అనుకుందాం... అధిక ఫ్యాన్లు, ఏసీలు ఉపయోగించి ఎక్కువ విద్యుత్ సరఫరా జరిగే గృహాల నుండి అడిషనల్ చార్జెస్ పేరుతో వేలకు వేలు బిల్లులు కట్టించుకుంటున్నారు కదా మరి అడిషనల్ లోడ్ కూడా వేయించాలి కదా అని విద్యుత్ కస్టమర్లు విద్యుత్ అధికారులను ప్రశ్నిస్తున్నారు.. ఇకనైనా తాత్సారం వదిలేసి ప్రజలు, మహిళలు, ముఖ్యంగా ప్రస్తుత పరీక్షలు రాస్తున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని కరెంటు కోతల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై నేటి దినపత్రిక రిపోర్టర్ విద్యుత్ ఏడిఈ సురేంద్రనాథ్ ను వివరణ కోరగా సమస్య తనకు తెలిసిందని, ప్రస్తుతం ట్రాన్స్ఫార్మర్లు స్టాక్ లేవని, త్వరలోనే అడిషనల్ లోడ్ కోసం ట్రాన్స్ఫార్మర్లు పెట్టిస్తామని ఇంకో వారం లోపల సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని ఆయన వెల్లడించారు.

కానీ ప్రజలు ఇదివరకే వారం రోజుల కిందట కూడా రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పారని ప్రస్తుతం ఇప్పుడు కూడా మరో వారం రోజుల్లో పరిష్కరిస్తామని చెబుతుండడంతో మండిపడుతున్నారు. ఒకరోజు రెండు రోజులకే అల్లాడిపోతుంటే వీళ్లేమో వారాలకు వారాలు ఆ చీకట్లోనే బతకండి అంటూ సమస్యను త్వరితగతంగా పరిష్కరించకపోవడంపై తీవ్ర అసహన వ్యక్తం చేస్తున్నారు.

## కూటమి ప్రభుత్వంలోనైనా చేనేతలు బ్రతుకులు మారేనా...!



(మొదటి పేజీ తరువాయి)ఇది కార్మికులకు కాస్త ఉపశమనం లభించే అంశమే.అయినప్పటికీ ఇంకా చాలా సమస్యలు చేనేత కార్మికులను వెంటాడుతున్నాయి.వాటిని సైతం పరిష్కరించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపైన ఉందంటున్నారు. ముఖ్యంగా పట్టు రాయితీ,అర్హులైన చేనేత కార్మికులకు సబ్సిడీ రుణాలు,50 ఏళ్ల పైబడిన వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్,చేనేత కాలనీలకు స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి ఆవశ్యకత ఎంతైనా ఉంది.ఇక నీరుగట్టువారిపల్లి స్వచ్ఛమైన పట్టుచీరలకు మారుపేరని,ఆ చీరలకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారని,ఆహామీ త్వరలో నెరవేరుతుందని ఇక్కడి నేతన్నలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా సైతం చేనేత కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటామని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపుతామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా నీరుగట్టువారిపల్లిలో అర్హులైన చేనేత కార్మికులకు ఒక కాలనీ నిర్మించేందుకు స్థలం కేటాయిస్తామని ఇదివరకే హామీఇచ్చారు.గతంలో కరోనా మహమ్మారి ధాటికి చేనేతరంగం ఒడిదొడుకులకులోనై చేసిన అప్పులు తీర్చలేక చాలామంది చేనేత యజమానులు, కార్మికులు అనేక మంది ఆత్మహత్య చేసుకున్నారన్నారు.ప్రస్తుతం చేనేత రంగానికి పూర్వవైభవం వచ్చే పరిస్థితులు ఉన్నాయన్నారు.మార్కెట్లో పట్టుచీరలకు మంచి డిమాండ్ ఉందని,కూటమి ప్రభుత్వం ముడి సరుకుల ధరలు తగ్గిస్తే మరింత పుంజుకునే అవకాశం ఉందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా క్రీడ, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరులు మండిపల్లి.లక్ష్మి ప్రసాద్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా లయన్ మేఘా శ్యామ్ ఆర్థిక సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అలాగే మదనపల్లె రోడ్డుమార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి తెలిపారు. అనంతరం దాత లయన్ మేఘా శ్యామ్ మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర రవాణా క్రీడ,యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరులు మండిపల్లి.లక్ష్మి ప్రసాద్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నా వంతుగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు , మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.ఎం.టి కో ఆర్డినేటర్ లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి, జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర,లయన్ మనోహర్ రాజు,డాక్టర్ కొటేశ్వరి,వినోద్ కుమార్ నాయక్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు,

# రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతం చెయ్యాలి

– కలెక్టర్ శ్రీధర్ చమకూరి



పందికుంటలో రీసర్వే వివరాలపై ఆరాతీస్తున్న కలెక్టర్ శ్రీధర్ చమకూరి

**గాలివీడు,మేజర్‌న్యూస్ :** రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతం చెయ్యాలని అన్నమయ్య కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు.బుధవారం గాలివీడు మండలం పందికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని బత్తినవాండ్లపల్లెలో సర్వే నంబర్ 106 లో రైతు బి.ఇరగం రెడ్డి, బి.వెంకటరమణారెడ్డికి చెందిన 75 సెంట్ల భూమిలో జరుగుతున్న రీసర్వేను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎన్నివేల ఎకరాలు ఉన్నాయి,అందులో డ్రైలాండ్, వెట్ ల్యాండ్ విస్తీర్ణం ఎంత, రీసర్వే ఎప్పుడు మొదలు పెట్టారు,ఎన్ని టీములు సర్వే చేస్తున్నాయి ,ఇప్పటివరకు ఎన్ని ఎకరాల్లో రీసర్వే చేశారు, ఇంకెంత చెయ్యాలి తదితర వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.సదరు గ్రామంలో రీసర్వే చెయ్యాల్సిన భూములు,పూర్తి చేసిన వివరాలు తాసీల్దార్ భాగ్యలత వివరించారు.రీసర్వే ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.ప్రభుత్వ భూములు,పట్టా భూములు,తదితరాలను పక్కాగా సర్వే చెయ్యాలని చెప్పారు.ఏరోజుకారోజు వెక్టరైజేషన్ పూర్తి చెయ్యాలని సూచించారు. ఈసందర్భంగా అక్కడి రైతులతో సర్వే ప్రక్రియపై ముఖాముఖి మాట్లాడారు.వారికున్న విస్తీర్ణం,సర్వే చేసిన కొలతలు సరిపోతున్నాయా అనిరైతులనుఅడిగితెలుసుకున్నారు.ఈకార్యక్రమంలోతాసీల్దార్ భాగ్యలత,ఆర్.ఐబాలజీ,మండలసర్వేయర్ మురళీ,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.టి మహిళలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

– గాయపడిన మహిళకు సత్వరమే న్యాయం చేయాలి – సిపిఐ నాయకులు డిమాండ్




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఎస్.టి.మహిళ అలివేలమ్మపైన దాడిచేసిన అగ్రకులానికి చెందిన సుధాకర్,బాలకృష్ణపైన మర్డర్ కేసు నమోదు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స పొందుతున్న అలివేలమ్మను బుధవారం సిపిఐ నాయకులు కృష్ణప్ప,సాంబశివ,మురళిలు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్రకొండ మండలం,ఎల్లుట్ల పంచాయతీ శీలం వారిపల్లిలో ఎస్.టి ఎరుకుల కులానికి చెందిన అలివేలమ్మ కుక్కపిల్లను ఎందుకు కొడుతున్నారన్నందుకు అలివేలమ్మపైన అదే గ్రామానికి చెందిన సుధాకర్,బాలకృష్ణ ఇద్దరు కలసి విచక్షణారహితంగా దాడిచేశారని,కులం పేరుతో నానా దుర్భాషలాడి, చెప్పులకాళ్ళతో తన్ని ఆమె ఎముకులను విరిచేశారని,ఆమెను కొడుతుంటే అడ్డుకోబోయిన తన కోడలిపై కూడా దాడిచేశారన్నారు. తమపై దాడిచేసిన వారిపైన కేసు నమోదు చేయమని పోలీసులను ఆశ్రయిస్తే పోలీస్ కూడా సరిగా పట్టించుకోలేదని,పోలీస్ లు దాడిచేసిన వారిపైన ఏమాత్రం చర్యలు తీసుకోలేదన్నారు.దాడిచేసిన అగ్రకులస్తులు అలివేలమ్మను ఊరికి రానివ్వమని,మాపైనే కేసు పెడతావా నీకు ఎంత ధైర్యమని,నువ్వు ఎలా ఊరిలో బ్రతుకుతావో చూస్తామని ఆమెను బెదిరిస్తున్నారన్నారు.పోలీసులు వారిని అరెస్టు చేయకపోవడం వల్ల వారు మరెంత బరితెగిస్తున్నారన్నారు.ఇప్పటికైనా పోలీస్ అధికారులు సుధాకర్,బాలకృష్ణపైన అటెంటూ మర్డర్ కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.అలా చేయనియడలపోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్ర పాల్గొన్నారు.

# అన్నపై తమ్ముళ్లు కత్తితో దాడి



**రాజంపేట క్రైమ్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం హరిజనవాడలో బుధవారం అన్న పై తమ్ముళ్లు కత్తులతో దాడి చేశారు. ఇందుకు సంబంధించి వివరాలు ఈలా ఉన్నాయి. శింగనమల సుబ్బ నాగులు (38) అనే వ్యక్తి ఇటీవలనే తన భార్య నుంచి విడిపోయారు. తన భార్యను తనకు కాకుండా చేశారని అక్కసుతో ఫోన్లో శింగనమల సుబ్బనాగులు (38) దుర్భాషలాడుతూ ఉండగా,అది విని తమ్ముళ్లు శింగనమల నాగార్జున,శింగనమల సుభాష్ చంద్ర బోస్‌లు ఫోన్లో తమని ఉద్దేశించి తిడుతున్నాడని ఆగ్రహంతో అన్న సుబ్బన్న నాగులపై కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.అన్న శింగనమల సుబ్బనాగులు కు చేతికి మెడపై తీవ్ర గాయాల య్యాయి.సుబ్బనాగులు ను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.చిట్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఆదరణ-3 పథకంపై బీసీ కులవృత్తుల వారికి అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో దిలీప్ కుమార్

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న అన్ని బి.సి కులవృత్తుల సంఘాల నాయకులతో ఆదరణ -3 పథకంపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం బుధవారం ఏర్పాటు చేయడం జరిగిందనిఎంపిడీఓదిలీప్ కుమార్ పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశం నందు వారివారి వృత్తులలో వారికి నవీకరించిన పనిముట్లను ఏర్పాటు చేయుటకు వారి నుండి కొత్త రకమైన పనిముట్లు జాబితాను తయారుచేసి జిల్లా అధికారులకు పం పించడం జరుగుతుందని మరియు సంబంధిత కొత్తరకం పనిముట్లతో వారిఆదాయంనైపుణ్యం పెంపొందిం చుటకు ఈ కార్యక్రమం రూపొందిం చబడిందన్నారు. అదేవిధంగా వారికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మహా ధర్నాకు ఎల్‌ఐసి ఏజెంట్‌ల మద్దతు



**రాజంపేట,మేజర్ న్యూస్ :** ఎల్‌ఐసి ఏజెంట్స్ యూనియన్ తరపున ఈరోజు అనగా 19వ తేదీన ఢిల్లీలో జరుగు మహా ధర్నాకు మద్దతుగా రాజంపేట లియాఫీ తరుపున పాలసీ ఓల్డర్స్ బోనస్ పెంచాలని, ప్రీమి యంపైజిఎస్టి తీసి వేయాలని, సరెండర్ వ్యాల్యూ సవరిం చాలని, మినిమం పాలసీ ఒక లక్ష చేయాలని, బీమా సుగం తీసివేయాలని, క్లా బ్యాక్ క్లాజు ఎత్తివేయా లని రాజంపేట లియాఫీ తరుపున ప్రెసి డెంట్ ఏవి సుబ్బయ్య, సెక్రటరీ ముద్దా శంకర్ రెడ్డి,ట్రెజరర్ సుధాకర్ రాజు మరియు ఏజెంట్స్ బృందం ఒక్కరోజు శాంతియుత ధర్నా చేయడం జరిగినది.

# అధిక దిగుబడి పొందడానికి మెలకువలు అవసరం

– అధికారులను సంప్రదించి పంటలు సాగు చేయండి – మామిడి దిగుబడికి యాజమాన్య పద్ధతులు పాటించండి




**రైల్వే కోడూరు రూరల్, మేజర్ న్యూస్ :** ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీ పి.రవిచంద్ర బాబు అధ్యక్షతన రైల్వే కోడూరు మండలంలోని ఉద్యాన పరిశోధన స్థానం అనంతరాజుపేట నందు మామిడి పూత పిందె దశలో చేపట్టవలసిన సస్యరక్షణ, సమగ్ర యాజమాన్య పద్ధతులు, ఫ్రూట్ కవర్స్ వినియోగము, మార్కెటింగ్ పైన రైతు శిక్షణఅవగాహణ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతరాజుపేట ఉద్యాన పరిశోధన స్థానం హెడ్ మరియు ప్రిన్సిపల్ సైంటిస్ట్డా.కే.ఎం యువరాజు మాట్లాడుతూ మామిడిలో అధిక దిగుబడులు పొందడానికి సమగ్ర పోషక , నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలియజేశారు. అలాగే రైతు సోదరులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడవల్సిందిగా సూచించారు.ఉద్యాన కళాశాల అనంతరాజుపేట కీటక విభాగం సహాధ్యా పకులు డాక్టర్ జి.శారద మాట్లాడుతూ తేనె మంచు పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలని తెలియజేశారు. ప్రారంభ దశలో తేనేమంచు పురుగు నివారణకు వేప నూనె 1500 పిపియం 5 మీ.లి లీటర్ నీటికి లేదా అజాడిరెక్టిన్ 10000 పి పి యం 1 మిల్లీలీటర్ం జిగురు మందు 0.5 మీ.లి లీటర్ కలిపి పిచికారి చేయవలసిందిగా సూచించారు.పచ్చి పూత దశలో నివారణకు బుప్రోఫుజిన్ 20 శాతంంఅసిపేట్ 50 శాతం, 1గ్రాము లేదా డైనోటోఫ్యూరాన్ 0.2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చెయ్యాలి అని తెలిపారు.అలాగే బి ఎం వి అనే మైక్రోబియల్ మందు ను ఎకరాకు 100 మి. లి 500 లీటర్ల నీటిలో కలిపి డ్రిప్‌లో వదలాలని తెలిపారు.అలాగే ఇప్పుడు పిందెలు రాలుతున్నట్లు అనిపిస్తే ప్లానోఫిక్స్ అనే మందును 500 లీటర్ల నీటికి 100 మి.లి కలిపి స్ప్రే చెయ్యాలి అని తెలిపారు. అలాగే తామర పురుగులు నివారణకు నీలి రంగు జిగురు అట్టలను చెట్టుకు ఒకటి చొప్పున కట్టాలి, అలాగే కానుగ సోప్ ను 7.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి స్ప్రే చెయ్యాలి అని తెలిపారు.ఒకవేళ తామర పురుగులు ఉధృతి అధికంగా ఉంటే ఫిప్రోనేల్ 2 మి.లి లేదా స్పైనోసాడ్ 0.3 మి.లి. కలిపి పిచికారి చెయ్యాలి అని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో సింతటిక్ పైరిత్రోయిడ్స్ మందులను మామిడిలో వాడకూడదు అని తెలిపారు. అలాగే పండుగ నివారణకు పండుగబుట్టలనుఏర్పాటు చేసుకోవలసి నదిగా సూచించారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు మాట్లాడుతూ ఉద్యాన శాఖ తరపున మామిడి కాయలకి ఉపయోగించేకవర్లు సబ్సిడీలో ఆదిస్తున్నాం అన్నారు. కావలసిన రైతులు మీ దగ్గరలోని రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకొని పొందవచ్చు అన్నారు.ఒక్కొక్క కవర్ ధర రు.2.20, ఇందులో సబ్సిడీ – రు. 1, రైతు భాగంగా రు. 1.20 చెల్లించి పొంద వచ్చు అని తెలిపారు.ఉద్యాన పరిశోధన స్థానం, అనంతరాజుపేట తెగుళ్ల విభాగం శాస్త్రవేత్త డాక్టర్ జి. సందీప్ నాయక్ మామిడిలో బూడిద తెగులు,పక్షి కన్ను తెగులు , ఇతర తెగులు నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులుపాటించాలనితెలిపారు.ఈ కార్యక్రమంలోకోడూరు,రాజంపేటఉద్యాన అధికారులుయం.వెంకట భాస్కర్, జి.సురేష్ బాబు, కోడూరు వ్యవసాయ అధికారి సుధాకర్ ,రైతుసేవకేంద్ర సిబ్బంది కోడూరు రాజంపేట నియోజకవర్గాల్లోని ఏడు మండలాల నుంచి 310 మంది మామిడి రైతులు పాల్గొన్నారు.



# వృత్తికళాకారుల ఆర్థిక స్వావలంబనకే ఆదరణ 3 పథకం

– మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్ మస్రూర్ వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** వివిధ రకాల వృత్తికళాకారుల ప్రతినిధుల సమావేశం స్థానిక మదనపల్లి మండల ప్రజాపరిషత్తు కార్యాలయం మీటింగ్ హాల్ నందు జరిగింది.వెనుకబడిన తరగతుల సంక్షేమ సహకార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఆదరణ 3వ విడత కార్యక్రమం అమలు కడప,అన్నమయ్య జిల్లాల వెనుకబడిన తరగతుల సంక్షేమ సహకార సంస్థ కార్యనిర్వహక డైరెక్టర్ కార్యాలయం ఆదేశాలు మేరకు వృత్తి కళాకారుల నైపుణ్యతను మరియు ఆర్థిక స్వావలంభనను పెంపొందించుటకు ఈ కార్యక్రమాన్ని కుల సంఘాలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నాయి బ్రాహ్మణులు,సంగీత కళాకారుల,కొలిమి వృత్తివారు,స్వర్ణకారులు, కార్పెంటర్లు,సాధారణ విద్యుత్ పరికరాల పనివారు, చేపల(బెస్తలు), కుమ్మరి,యాదవ సంఘాల,రజక, రాతి (శిల్పి) కళాకారుల,భవన నిర్మాణ,దర్జీ సంఘాలు,కల్లు సంఘాల,చేనేత కార్మికుల సంఘాల నాయకులు,ప్రతినిధులు హాజర య్యారు.ఈ సందర్భంగా పలువురు సంఘాలు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదరణ 3వ విడత అమలు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కాగా ఏఏ కులానికి లేదా ఏఏ సంఘానికి ఏపనిముట్లు అందజేయడం జరుగుతుందో వివరాలు తెలియజెస్తే వాటిని తమ సంఘాల్లోని అర్హులైన సభ్యులు సద్వినియోగం చేసుకొనేవిదంగా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.అంతేకాకుండా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సమావేశం ఏర్పాటు చేయడం వలన ఎవరికీ మేలు జరగదన్నారు.ఇప్పటికైనా సంఘాల వారీగా ప్రభుత్వం అందించే పనిముట్లు,ప్రయోజనాల వివరాలు అందజేయాలని కోరారు.దీనిపై ఎంపిడిఓ తాజ్ మస్రూర్ స్పందిస్తూ ప్రభుత్వ అధికారులు ఒక్కరోజు ముందే మీటింగ్ ఏర్పాటు చేయాలనే ఆదేశాలు రావడం వల్లనే కొంత మందికి సకాలంలో సమాచారం అందించడంలో ఆలస్యం జరిగిందన్నారు.సంఘాలు నాయకులు కోరిన విధంగా త్వరలోనే అన్ని వివరాలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.అలాగే పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో సంఘాలకు ఏదైనా కొత్త పరికరాలు కావాలంటే వినతిపత్రం ఇవ్వాలని కోరారు.అలాగే 20 నుండి 40 ఏళ్లలోపు మహిళకు టైలరింగ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రభాకర్,రజక సంఘం నాయకులు ముద్దిమడుగు రాంమూర్తి,చేనేత నాయకులు మోడెం నాగరాజుతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఏడూరుల్ల మారమ్మ ఆలయ అభివృద్ధికి అందరి సహకారం కావాలి



మారమ్మ తల్లి ఫైల్ ఫోటో

నూతన ఆలయ కమిటీ

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ లోగల ఏడూరుల్ల మారమ్మ ఆలయ అభివృద్ధికి అందరం కలిసి కట్టు గా సహకరించాలని నూతన కార్యవర్గం కమిటీ సభ్యులు కోరారు. మంగళ వారం వారు విలేకర్లసమావేశంలోమాట్లాడుతూ ఈ ఆలయం చాలా చరిత్ర కలిగినది అని సుమారు 1000 సంవత్సరాలుగా ఈ ఆలయం నందు పూజలు నిర్వహిస్తున్నట్లు వారన్నారు. మారమ్మ జాతర అంటే ఏడు ఊర్ల జాతర అని వారు అన్నారు. నారాయణ రాజు పేట, అరవపల్లి, గొల్లపల్లి, ఇసుకపల్లి హరిజన వాడ,ఇసుకపల్లి,దిగువ కుమ్మరపల్లి, నాగిరెడ్డీ పల్లిలు కలుపు కొని ఏడూరుల్ల మారమ్మగా పేరుగాంచినఆలయం అని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అలాగే ఆలయ స్థలసమస్యలు పరిష్కరిం చేందుకు అందరూ కలిసికట్టుగా ముందడుగువేయాలని వారు పిలుపునిచ్చారు . రానున్న అమ్మవారి జాతర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందివ్వాలని కమిటీ సభ్యులు కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

# పాఠశాల ప్రచార కరపత్రాల ఆవిష్కరణ

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేటమండలందళవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు మజీద్,పంచాయితీ సెక్రటరీ బాలాజీ పాఠశాల ప్రచార కరపత్రాలను, పాఠశాల కార్యక్రమాలు తెలిపే పిల్లలు నటించిన లఘు చిత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ..ఒక ప్రాథమిక పాఠశాలకు ఇలా కర పత్రాలు ప్రచురించడం వినూత్న ఆలోచన అని, పాఠశాలలో నమోదు పెంచడానికి,పాఠశాల అభివృద్ధికి తల్లి తండ్రుల సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు.ఉపాధ్యాయుడు రమణ మాట్లాడుతూ పాఠశాలలో నమోదును పెంచి,నాణ్యమైన ,ఒత్తిడి లేని,విలువలు కలిగిన విద్యను అందించడమే తమపాఠశాలప్రధానఉద్దేశమని ,గ్రామములో ప్రతి తల్లి తండ్రులు ఆలోచించి తమ పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలలో చేర్చి పాఠశాల అభివృద్ధికి కృషి చేయసలని కోరారు. కార్యక్రమములోతల్లితండ్రులు,ఉపాధ్యా యులుమల్లికార్జున,సీఆర్పిఆనంద్ పాల్గొన్నారు.





# మంత్రి మండిపల్లి సోదరులు జన్మదినం సందర్భంగా 200 మంది యువతతో రక్తదానం శిబిరం విజయవంతం



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ఏపీ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు అతని సోదరుడు డాక్టర్ శ్రీ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం నాడు లక్కిరెడ్డిపల్లి మండల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పండుగల అంగరంగ వైభవంగా మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రామ్ లక్ష్మణ్ లు అయినటువంటి మంత్రి సోదరులు జన్మదిన వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి మండిపల్లి అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొని జన్మదిన వేడుకలను భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం లక్కిరెడ్డిపల్లి స్థానిక టిడిపి కార్యాలయం నందు వైద్యసిబ్బందితో కలిసి డిఎంహెచ్ఓ డాక్టర్ దేవిడ్ సుకుమార్ లక్కిరెడ్డిపల్లి ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ నీలోఫర్ బేగం, డాక్టర్ మహేశ్వర రాజు, బండారు శ్రవణ్ కుమార్, డాక్టర్ లక్ష్మీపతి,డాక్టర్ సిద్దయ్య, ల్యాబ్ టెక్నీషియన్ల లతో కలిసి శ్రీ మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయచోటి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో యువత, టిడిపి నాయకులు మండిపల్లె అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని 200 మంది రక్తం రక్తదానం యనుముల మదనమోహన్ ఆధ్వర్యంలో చేశారు. రక్తదానంలో పాల్గొన్నటువంటి యువతకు జ్యూస్, బ్రెడ్లు, పండ్లతోపాటు పాటు ప్రశంస పత్రాలు మండల తహసిల్దార్ శ్రీనివాసులు మరియు డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్ లు అందజేశారు. లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజల కొరకు ప్రజా సంక్షేమం కొరకు నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా కష్టపడుతున్నటువంటి మన ప్రియతమ నాయకుడు ఆరాధ్య దైవంగా భావించే రామ్ లక్ష్మణులు అయినటువంటి మంత్రిమండిపల్లి రాం॥ పసాద్ రెడ్డి అతని సోదరుడు డాక్టర్ మండి పల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఇలాంటి జన్మదినం వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఎల్లవేళలా దేవుడినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెల్త్





అసిస్టెంట్ రవిశంకర్ బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ రఫీనియోజకవర్గనాయకులతోపాటు లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశంనాయకులుమాజీఏపీఐసీసీచైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,షేక్ ఆరిఫ్, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ జయరాం రామాంజనేయులు, దేవాందర్ రెడ్డి, సిద్దక వెంకట్రామ రెడ్డి,పాపయ్య, రవిశంకర్ రాయల్, ఆర్కే హేమంత్, శంకర్,డీలర్ అన్వర్,సయ్యద్ మసూద్, ముక్తార అహ్మద్ యోగాంజనేయులు శ్రీనివాసులు, ఓబులేసు, మూగి వెంకటరమణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మణిపాల్ అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగు నీరు సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**నందలూరు మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు తో జిల్లా పంచాయతీ అధికారి మస్తాన్ వల్లి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం లో ఎక్కడ త్రాగు నీరు ఇబ్బందులు కలుగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి లకు సూచనలు జారీ చేశారు. అలాగే ఇంటి పన్నుల వసూళ్లు, %ూబొూజ% ల నిర్వహణ అనే అంశాల గురించి కార్యదర్శులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ యన్. సునీల్ కుమార్, నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, నాగిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్, నందలూరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఇతర పంచాయతీల కార్యదర్శులు అందరూ హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిపిఓ మస్తాన్ వల్లి

# అట్టహాసంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన చమర్తి జగన్మోహన్ రాజు,శ్రీరామ్ చినబాబు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా,యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,ఆయన సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం అట్టహాసంగా జరిగాయి. రాజంపేట జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆయన జన్మదిన వేడుకలకు హాజరై శాలువాతో,పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రిగా,ఎమ్మెల్యేగా రాంప్రసాద్ రెడ్డి ఎంతో సమర్థవంతంగా పనిచేస్తున్నారని,ఇందుకు అతని సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా అన్నమయ్య జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియా డారు. తన పనితీరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ ప్రశంసలు అందుకుంటున్నారని కితాబునిచ్చారు. నిరంతరం ప్రజా శ్రేయస్సుపై పరితపిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మేకల రెడ్డి శేఖర్,మదనపల్లి రూరల్ ప్రెసిడెంట్ దేవరింటి శ్రీనివా సులు,టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొండ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో మంత్రి మండిపల్లి జన్మదిన వేడుకలు

– టిడిపి నాయకులచే చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థలో ఏపి రవాణా,యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అట్టహాసంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ లీనా కుమారి మాట్లాడుతూ వెలుగు చిన్నారులు మరియు వృద్దులు నడుమ మన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,తన సోదరుడు లక్ష్మిప్రసాద్ రెడ్డిల జన్మదిన వేడుకలు నిర్వహించడం ఎంతో ఆదర్శప్రాయమన్నారు. పేదలు,అన్నార్తులను ఆదుకోవడం, నిస్సహాయులను,అభాగ్యులను చేర్చుకోవడం ఇలా ఎన్నో గొప్పగొప్ప కార్యక్రమాలను చేపడుతున్న వారికీ వారి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు . అనంతరం డాక్టర్ పి.ఆర్య శంకర్ మాట్లాడుతూ ఇలా తమ అభినవ నేత రాంప్రసాద్ రెడ్డి,లక్ష్మిప్రసాద్ రెడ్డిల జన్మదిన వేడుకలు వెలుగు సంస్థలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వెలుగు సంస్థకు ముందుందు తమవంతు సహాయ,సహకారాలను అందిస్తానని



హామీఇచ్చారు. తదుపరిచిన్నారులకువృద్దులకుఅల్పాహారం అందించి ,కేకే కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సేవాభావం స్వచ్ఛందసంస్థ అధ్యక్షులు గాలివీడు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ పి.ఆర్య శంకర్, సిరివేలు చరణ్ కుమార్,వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్‌వర్కర్‌గీత,వార్డెన్‌స్వీటీ,సుమన్‌టి.వి.సిబ్బంది, కార్యకర్తలు,అభిమానులు,వెలుగుసిబ్బంది,చిన్నారులువృద్దులు పాల్గొన్నారు.

# నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో జీవించాలి



**లక్కిరెడ్డిపల్లి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా క్రీడ యువ జన శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లు నిండు నూరేండ్లు సుఖ సంతోషాలతో జీవించాలని మాజీ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి పూలు కుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి రాజంపేట పార్ల మెంటరీ టిడిపి ఉపాధ్యక్షుడు మందపాటి రవీంద్రబాబు లు కొనియాడారు. బుధవారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ల పుట్టినరోజు వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో కేకును కట్ చేసి తెలుగు తమ్ముళ్లు ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాయ చోటి నియోజకవర్గాన్ని ఈ ఐదు సంవత్సరాల కాలంలో అన్ని రంగాలలో అభివృద్ధిలోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి రాంప్రసాద్ రెడ్డి అని పేర్కొన్నారు. ప్రజా సమస్య లను నిరంతరం పరిష్కరిస్తూ ప్రజల హృదయాలలో సోద రులు ఇద్దరు చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. అనంతరం అన్ని గ్రామాలలో మరియు ఉపాధి పనుల దగ్గర కూడా రాముని లక్ష్మణుని పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు ప్రభాకర్ నాయుడు మహమ్మద్ రియాజ్, మహమ్మద్ రఫీ, టిడిపి నాయకులు కుమార్ రెడ్డి, నాగేశ్వరరావు, ధర్మారెడ్డి, ఉదయ్ కుమార్, కాలపల్లి రామ్మోహన్ నాయుడు, వీర రాఘవులు, టోపీవలి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి క్యాంపు కార్యాలయంలో అంగరంగ వైభవంగా రామ, లక్ష్మణుల జన్మదిన వేడుకలు

జన్మదిన వేడుకలకు భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లిరాంప్రసాద్‌రెడ్డిడాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డిల జన్మదిన వేడుకలు సంద ర్భంగా బుధవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డిల జన్మదిన వేడు కలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో టిడిపి నాయకులు రాహుల్ రెడ్డి, టిడిపినాయకులుప్రజాప్రతినిధులు, అభి మానులుభారీసంఖ్యలోహాజరై మంత్రి జన్మది న వేడుకలనుఅత్యంతఘనంగానిర్వహించా రు. ఈసందర్భంగాజిల్లానలుమూలలనుంచి మండిపల్లికుటుంబసభ్యులు,టిడిపి నాయ కులు, అధికారులుప్రజాప్రతినిధులు హాజరయ్యారు.



## సౌత్ సెంట్రల్ రైల్వే సంఘ్ ఆధ్వర్యంలో ప్రొటెక్ట్ వీక్...




**నందలూరు మేజర్ న్యూస్:** ఉమ్మడి కడప జిల్లాలో ప్రసిద్ధి చెందిన నందలూరు రైల్వే కేంద్రం లో ప్రొటెక్ట్ వీక్ ను రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నందలూరు బ్రాంచ్ సెక్రటరీ వై. రవి ప్రకాష్ నేతృత్వంలో సంఘ్ నేతలు రైల్వే కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ్ బ్రాంచ్ సెక్రటరీ రవి ప్రకాష్ మాట్లాడుతూ భారతీయ రైల్వేనీ పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ విధానం పై కార్మికుల్లో పూర్తిస్థాయివ్యతిరేకతఉందన్నారు. కార్మికులు సంఘటితంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు రాజీలేని పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పెంచలయ్య, హాస్టల్ సెక్రటరీ రాజేశ్వరయ్య, వైస్ చైర్మన్ సురేష్ బాబు,, బీఈ సీ మెంబర్ రామకృష్ణ, నాయకులు ఎంబీ అత్తర్, నాగరాజు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.కార్మికులు ర్యాలీ నిర్వహించారు

## బయోమెట్రిక్ స్కానర్ల పంపిణీ చేసిన ఎంపీడీఓ..



**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని12సచివాలయాలకు బుధవారం ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి బయోమెట్రిక్ స్కానర్లుపంపిణీచేశారు.గతంలో బయోమెట్రిక్ స్కానర్లు సక్రమంగా పనిచేయక సచివాలయాలపరిధిలోనిమారుమూల గ్రామాలలోపెన్షన్లుపంపిణీకార్యక్రమం సజావుగా జరగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.నూతనంగా ప్రభుత్వం పంపిణీ చేసిన బయోమెట్రిక్‌స్కానర్లను ఉదయం సంబంధిత సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు పంపిణీ చేయడం తో సమస్య పరిష్కారమైంది. ఈ పంపిణీ కార్యక్రమంలో ఏవో థామస్ రాజా, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, టైపిస్ట్ సురేంద్ర, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సచివాలయం వద్ద చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** లక్కిరెడ్డిపల్లె మండలంలోని మద్దిరేవుల గ్రామ సచివాలయం దగ్గర బుధవారం సర్పంచ్‌శ్రీమతితుమ్మలచంద్రమ్మ ఆధ్వర్యంలో వేసవి కాలం దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. మద్దిరేవుల ఈడిగపల్లి చుట్టు ప్రక్కల సుమారు 10 కిలో మీటర్ల దూరం పైగా మజరా బూడిదిగుంటపల్లి, కాకులవరం గ్రామాల ప్రజలు సుదూర ప్రాంతం నుండి అనేక అవసరాల రీత్యా సచివాలయంకు వస్తుంటారని ప్రస్తుతం వేసవి కాలం కావడంతో వడదెబ్బ తగిలేవకాశం ఉన్నదని మజ్జిగ, త్రాగునీరు అవసర నిమిత్తం ప్రజలు తాగాలని, వేసవి ముగిసేవరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది లావణ్య నందిని విజయ్ కుమారి సెక్రటరీలు వేణుగోపాల్, శి రిబాబు, అడ్వకేట్ వంశీ కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొననున్నారు.




## జనసేన పార్టీకి బండి మనోహర్ సేవలు ఎంతో అవసరం

– ఆపార్టీ రాయలసీమ కో-కన్వీనర్ రాందాస్ చౌదరి వెల్లడి – జనసేన నాయకులు,కార్యకర్తలు సమక్షంలో మనోహర్ జన్మదిన వేడుకలు





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ బండి మనోహర్ లాంటి నాయకుల సేవలు అవసరమని ఆపార్టీ రాయలసీమ జిల్లాల కో-ఆర్డినేటర్ గంగారపు రాందాస్ చౌదరి పేర్కొన్నారు.జనసేన పార్టీ ముఖ్య నాయకులు,చేనేత సంఘం నాయకులు సమక్షంలో బండి మనోహర్ జన్మదిన వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి.నీరుగట్టువారిపల్లెలోని మనోహర్ ఇంటి వద్ద జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,చేనేత సంఘం నాయకులు, వ్యాపారులు పెద్ద ఎత్తున హాజరై పూలమాలవేసి,శాలువులతో సన్మానించి,కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ బలమైన బిసి నేత,చేనేత నాయకుడిగా బండి మనోహరకు గుర్తింపు ఉందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ఇటీవలే జనసేన పార్టీలో చేరారని,ఆయన సేవలను పార్టీ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు.భగవంతుడి ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,రాజకీయంగా భవిష్యత్తులో ఉన్నతపదవులుఅలంకరించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం బండి మనోహర్ మాట్లాడుతూ తనపై అభిమానంతో పుట్టినరోజు శుభాకాంక్షలు రాందాస్ చౌదరికి,ఇతర పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అందరితో కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ భాస్కర్ కుమార్ (మహర్షి ),జిల్లా జాయింట్ సెక్రెటరీ సనా ఉల్లా, జిల్లా సెక్రెటరీ గజ్జల రెడ్డెప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి వరికోల నాగరాజు,పురం నగేష్ పట్టణ ఉపాధ్యక్షులు,మేకల చెరువు అర్జున పట్టణకార్యదర్శి,రెడ్డి శేఖర్ రెడ్డి రూరల్ కార్యదర్శి,పద్దు పట్టణ ప్రధాన కార్యదర్శి,నాగవేణి,యం. రామ్మోహన్,జనసేన నాయకులు, జనార్ధన్, రామసముద్రంమండలఅధ్యక్షులుచంద్రశేఖర్,బాబు, విశ్వనాథ్, సంజీవ్,సురేష్,హరి,వెంకటరమణ,రామాంజులు,అశోక్,లక్ష్మీనారాయణ,స్వామి,శివ,గుణశేఖర్,జనసేననాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు

## రామాపురం మండలంలో ఘనంగా మంత్రి పుట్టినరోజు వేడుకలు



**రామాపురం మేజర్‌న్యూస్:** రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి 43వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బుధవారం తెలుగుదేశం శ్రేణులు అంజనా రెడ్డి డాక్టర్ శ్రీనివాసులు దేరంగులశ్రీనివాసులు ఆధ్వర్యం లోఘనంగానిర్వహించారుమండల కేంద్రం లోనీ మూడు రోడ్ల కూడలి వద్ద భారీ కేక్ కట్ చేశారు. అలాగే చిట్లూరులో సురేందర్ రెడ్డి దేవదర్శన్ రెడ్డి చెన్న కృష్ణారెడ్డల ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేశారు. నీలకంఠ రావుపేటలో ఉపాధికూలీలకు టిడిపి గ్రామ నాయకుడు పెంచల్ రెడ్డి స్వీట్లు పంచిపెట్టాడు బండపల్లి గ్రామంలో భయ్యా రెడ్డి మంత్రి రాంప్రసాద్ రెడ్డి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిల పుట్టినరోజు సందర్భంగా ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు అనంతరం లక్కిరెడ్డిపల్లిలోనిర్వహించేరక్తదాన శిబి రానికి రాముడుయువసేన ఆధ్వర్యంలో మాజీ మార్కెట్‌కమిటీచైర్మన్‌రమేష్‌రెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రదీప్ కుమార్ రెడ్డి రామాంజనేయులు రెడ్డి ఓబులేసు రక్తదాన శిబిరంలో పాల్గొని20మందిరక్తదానం చేశారు.. చంద్రమౌళి.భాస్కర్‌రెడ్డిరామకృష్ణగౌడ .చిలేకం పల్లి శివారెడ్డిశివశంకర్‌రెడ్డి శివారెడ్డి చం ద్ర య్య. శంకర.బాబుపట్టాభిరెడ్డిచెన్నారెడ్డి నాయకులుకార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు



## జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తున్న మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి

– టిడిపి నాయకులు నాగూర్ వలి కితాబు – మండిపల్లి సోదరులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షో ఆప్ శీనా




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాను రాష్ట్ర రోడ్డు రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) కితాబు నిచ్చారు.బుధవారం మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి,ఆయన సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు టిడిపి నాయకులు,కార్యకర్తలు సమక్షంలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా షో ఆప్ శీనా మండపల్లి సోదరులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ 15 సంవత్సరాల తర్వాత రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించిందంటే అది మండిపల్లె కుటుంబం గొప్పతనమన్నారు.మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో అయనకు మంచి సాన్నిహిత్యం ఉందని గుర్తుచేశారు.రాయచోటి నియోజకవర్గమే కాకుండా,జిల్లా ప్రజలతో మండిపల్లి కుటుంబానిది విడదీయరాని అనుబంధమన్నారు.అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల శ్రేయస్సు కోసం మంత్రి మండిపల్లి నిరంతరం పరితపిస్తుంటారని కొనియాడారు. మంత్రిగా సమర్థవంతంగా పనిచేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ దృష్టిని ఆకర్షించారన్నారు.రామాయణంలో రాముడికి లక్ష్మణుడు సహాయ, సహకారాలు అందించాడని,అదే తరహాలోనే మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డికి ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాజకీయాల్లో తోడుగా నిలుస్తున్నాడని వివరించారు.ఆ భగవంతుడు ఆశీస్సులతో మండిపల్లి సోదరులు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# సునీతా విలియమ్స్ రాకతో సంబరాలు..



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సి.కొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామస్తులు సునీతా విలియమ్స్ తొమ్మిది నెలల సుదీర్ఘ అంతరిక్ష సాహస పరిశోధన ముగించుకుని అక్కడి ప్రతికూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని సురక్షితంగా భూమికి తిరిగి వచ్చిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి వెంకట రమణ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సునీతా విలియమ్స్ ధైర్యసాహసాలు చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం నింపుతాయని, వారిని శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించడానికి ప్రోత్సహిస్తాయని అన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్, స్పేస్ ఎక్స్ వ్యోమనౌకలో భూమికి క్షేమంగా తిరిగి రావడంతో పాఠశాల ప్రాంగణంలో చిన్నారులు "సునీతా విలియమ్స్ జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీ కార్యకర్త రాణి మాట్లాడుతూ, సునీతా విలియమ్స్ మహిళా శక్తికి ప్రతీక అని, ఆమె సాహసం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడారు. విద్యార్థులు జయంత్, ఆకాశ్,లిఖిత్ ,బన్నీ,భానుప్రియ, లోకేశ్, జాహ్నవిలు మాట్లాడుతూ, సునీతా విలియమ్స్ అంతరిక్షంలో ఎదుర్కొన్న సవాళ్ళను, వాటిని అధిగమించిన విధానాన్ని వివరించారు. ఆమె పట్టుదల, ధైర్యం తమకు ఎంతో ప్రేరణనిచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పెద్దలు చిన్నారులు అందరు మిఠాయిలు పంచుకొని ఆనందంతో పండుగ వాతావరణం తలపించింది.

# రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన బోడె రామచంద్ర యాదవ్

– మృతుడి కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఆర్థిక సాయం – రాజకీయ కక్షలకు కార్యకర్తలు బలికావడం బాధాకరం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రాజకీయ కక్షలకు సామాన్య కార్యకర్తలు బలి కావడం బాధాకరమని బీసీవై పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. పుంగనూరు నియోజకవర్గం,చంద్రమాకులపల్లె పంచాయతీ,కృష్ణాపురానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కాగిత రామకృష్ణ అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు వెంకటరమణ చేతిలో అతి దారుణంగా హత్య కాపడ్డ విషయం తెలిసిందే. ఈ సంఘటన ఉమ్మడి జిల్లాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఈ హత్యతో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అంతర్మదనంలో పడిపోయారు. ఈ నేపథ్యంలో బుధవారం బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ కృష్ణాపురంలోని కాగితపు రామకృష్ణ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం రామకృష్ణ సమాధికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో పెద్దిరెడ్డి కుటుంబానికి చీకటి ఒప్పందం కుదుర్చుకునే విధంగా అనుమానం కలుగుతున్నట్లు తెలిపారు. వీరి చీకటి ఒప్పందం తెలియక నిజమైన కార్యకర్తలు ఇలా బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పుంగనూరు,తంబళ్లపల్లె నియోజకవర్గం వర్గాల్లో ఇప్పటికీ వైసీపీ ప్రభుత్వ విధానాలే అమలవుతున్నాయన్నారు. తాను అధికారంలోకి రాగానే పెద్దిరెడ్డి కుటుంబంపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నమ్మించి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. కానీ చంద్రబాబు,పెద్దిరెడ్డి చీకటి ఒప్పందం వల్ల రామకృష్ణ అలాంటి వాళ్లు ఎందరో బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఈ ఒప్పందాలను పక్కనపెట్టి చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు మరిన్ని జరిగే అవకాశం లేకపోలేదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం కళ్ళు తెరచి పుంగనూరు నియోజకవర్గంలో జరుగుతున్న సంఘటనలు అరాచకాలను అదుపు చేయాలని కోరారు. అదేవిధంగా రామకృష్ణ హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



# వికసిత్ భారత్ యూత్ పార్లమెంటరీ ఫెస్టివల్‌కు రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌కి ఆహ్వానం



**నందలూరు మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వం యువజన క్రీడల నెహ్రూ యువజన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో కడపలో జరుగుతున్న వికసిత్ భారత్ యూత్ పార్లమెంటల్ ఫెస్టివల్ కు రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ డాక్టర్. పసుపులేటి శివశంకర్ ను ప్రత్యేక అతిథిగా ఆహ్వానం ఇవ్వడం జరిగిందని నెహ్రూ యువజన కేంద్రం కె. మణికంఠ తెలిపారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశం పైన కడప జిల్లా, అన్నమయ్య జిల్లా ల యువతతో ఈ కార్యక్రమం కడపలోని కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 21వ తేదీన జరుగుతుందని వారు తెలిపారు. ఈ సదస్సులో బాగామాట్లాడినవారురాష్ట్ర స్థాయికి అక్కడ నుండి జాతీయ స్థాయిలోని పార్లమెంటులో మాట్లాడే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజింగ్ జాయింట్ డైరెక్టర్ అనిత పార్థసారథి లు పాల్గొంటారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో దేశభక్తి జాతీయ సమైక్యత, యువతబాధ్యత ,నాయకత్వ లక్షణాలు, ఒకే దేశం ఒకే ఎన్నిక తదితర జాతీయ అంశాల గురించి చర్చ ఉంటుందని వారు తెలిపారు.

# మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సంబేపల్లి టీడీపీ మండల నాయకులు మడితాటి రవీంద్రారెడ్డి



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా క్రీడా,యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరులు మండిపల్లి. లక్ష్మి ప్రసాద్ రెడ్డిల పుట్టినరోజు సందర్భంగా విజయవాడలోమంత్రిక్యాంప్ కార్యాలయం లో కేక్ కట్ చేసిన సంబేపల్లి టీడీపీ మండల నాయకులు మడితాటీ రవీంద్రా రెడ్డి అనంతరం రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రవాణా క్రీడ,యువజన శాఖ మంత్రివర్యులు మండిపల్లి. రాంప్రసాద్ రెడ్డి వారి సోదరులు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి ఇరువురు ఒకే రోజు పుట్టినరోజు రావడం చాలా సంతోషం అని అన్నారు ఇరువురు వారి పేర్ల మాదిరిగా రామాయణంలో రామ లక్ష్మణులు మాదిరిగా కలిసి మెలిసి ఉండడం చాలా సంతోషం అన్నారుఅలాగెరాయాచోటినియోజక వర్గాన్ని మరి ముఖ్యంగా సంబేపల్లి మండలాన్ని ప్రగతిపథంలోనడిపేందుకుకృషి చేస్తున్నార న్నారువారి సారథ్యంలో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తాను అని వారు పేర్కొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ..వ్యక్తికి తీవ్రగాయాలు..

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :**

ములకలచెరువు మండల కేంద్రంలోని పవర్ ఆఫీస్ సమీపంలో బుధవారం రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి.. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై వెళ్తున్న మొలకలచెరువుకు చెందిన జేసీబీ ఓనర్ రామ్మూర్తి (49)సొంత పనులు నిమిత్తం ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రామ్మూర్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108 సమాచారం అందజేయడంతో గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మదనపల్లి ప్రభుత్వ తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.



# మాలల సింహగర్జన సభను జయప్రదం చేయండి



**కలికిరి మేజర్ న్యూస్:**
మాలల సింహగర్జన సభను జయప్రదం చేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి వి.హరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రింకోర్టు ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పును రద్దు చేయూలని డిమాండ్ చేస్తూ రిజర్వేషన్ శాతము 15 నుండి 20 శాతానికి పెంచా లని లక్షలాది మంది మాలలతో తిరుపతిలో జరుగు రాయలసీమ మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. నెహ్రూమున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్, తిరుపతి నందు ఆదివారము మధ్యాహ్నం 3.00 గంటలకు జరుగు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోయన్ టీ రమణ, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులువి భాను ప్రకాష్, మాల మహానాడు కలికిరి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, మండల ప్రచార కార్యదర్శి జిల్లా ప్రచార కమిటీ సభ్యులు సహదేవ ,మేస్త్రి రామ ,సర్పంచ్ రెడ్డి రామ్ ,గురు, శీన, రెడ్డయ్య ,ప్రతాప్ ,గంగాధర ,రమణ ,సహదేవ సందీప్ ,ధనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న వారాంతపు సంత వేలం పాట

**గాలివీడు,మేజర్‌న్యూస్ :**
మండలకేంద్రంలోని కూరగాయల సంత,పశువుల సంత,బస్టాండు రుసుములు వేలంపాట 2025-26 సంవత్సరానికి సంభందించి ఈనెల 21 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం2గంటలకుడీపీఎల్వో, ఈవో పీఆర్డీ వారి ఆధ్వర్యంలో గాలివీడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లుపంచాయతీకార్యదర్శి బి.ఆంజనేయులు నాయక్,సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవమ్మ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేలంపాటలో పాల్గొనదలచిన వారు పశువులసంతకురూ.2 లక్షలు, కూరగాయల సంతకు రూ.1.50 లక్షలు,బస్టాండ్ రూ.1 లక్ష ధరావత్తు చెల్లించి పాల్గొనాలన్నారు. అంతేగాక పాటదారు తాసీల్దార్ ద్వారా రూ.3లక్షలఆస్తి దృవీకరణ పత్రం వేలంపాట సమయంలో సమర్పించాల న్నారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా సవాలు ఖాయ పరచుటకు గానీ,రద్దుపరచుటకుగానీ,వాయిదా వేయుటకు గానీ గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారంవుంటుందని వారు స్పష్టం చేశారు.

## వీరభద్ర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాహుల్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు డాక్టర్ లక్ష్మీప్రసాద్రెడ్డిల జన్మదినం సందర్భంగా బుధవారం రాయచోటి పట్టణంలోని వీరభద్ర స్వామి గుడిలో టిడిపి యువ నాయకులు మండిపల్లి రాహుల్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాహుల్ రెడ్డికి పూర్ణ కుంభంలో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు రాహుల్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 22 నుండి కేజీబీవీల్లో ప్రవేశాల కోసం ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరణ

### జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్న్యూస్ :** కేజీబీవీల్లో2025-26 విద్యా సంవత్సరానికి గానూ 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7,8,9,10,12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం తెలియజేశారు. ఆన్ లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయని అన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ ( బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బి.పి. ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింపబడతాయని తెలిపారు. ఈ దరఖాస్తు https://apkgbv.apcfss.in/ సైట్ ద్వారా పొందగలరు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుంది. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చనీ తెలియజేశారు.

## రాయలసీమ జోనల్ లెవెల్ అబాకస్ పోటీలో మెరిసిన ఎస్పిఎస్ విద్యార్థి





**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంస్థానిక చిట్వేల్లో అత్యాధునిక సదుపాయాలతో స్థాపించి ,అపూర్వమైన నైపుణ్యాలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులలో చదువులు పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ విద్యార్థి స్థాయికి తగిన విద్యను అందించడం ఈ పాఠశాల యొక్క ప్రత్యేకత రాయలసీమ జోనల్ లెవెల్ అబాకస్ రైజింగ్నాలెడ్జ్పోటీలలోదాదాపు 80 పాఠశాలల విద్యార్థుల పాల్గొనగా అందులో టీ .కార్తీక్ పద్మావతిపాఠశాల విద్యార్థి ప్రథమ స్థానంలో రాణించడం హర్షనీయం పాఠశాల డైరెక్టర్ నరేష్ కుమార్, కరస్పాండెంట్ లతా లావణ్య ,ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర బాబు మరియు గణిత బోధకులు ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. అలాగే పాఠశాల లోని విద్యార్థులు అందరిలో కూడా ఆధునిక పరిజ్ఞానంఉపయోగించి కూడికలు తీసివేతలు సులభమైన పద్ధతిలో ఎలా చేయాలో ఆ పాఠశాలలో పిల్లలకు అత్యద్భుతంగా నేర్పుతున్నారు నేడు పాఠశాలలో జరిగిన అబాకస్ పోటీలలో పాఠశాలలో తరగతి వైజ్ ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ నరేష్ కుమార్ బహుమతులు ప్రధానం చేశారు

## ఆదరణ పథకంపై అవగాహన సదస్సు...



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం లోని వెనుకబడిన వర్గాలకు చెందిన చేతివృత్తుల వారు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఆదరణ పథకంపై అవగాహన పొందాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో చేతివృత్తుల వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. చేతి వృత్తుల వారు ఆదరణ పథకం కోసం ఆధునిక పనిముట్లు, యంత్రాలతో తమ వ్యాపార రంగంలో అభివృద్ధి వైపు నడవాలని సూచించారు. ఈ సందర్భంగా చేతి వృత్తులకు సంబంధించి పలు రకాల ఆధునిక వస్తు సామాగ్రి వివరాలను వారికి వివరించారు. మండలంలోని చేతివృత్తుల వారు ఈ ఆదరణ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో థామస్ రాజా, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మ్యూజికల్ శివ,రజక, వడ్డెర, నాయి బ్రాహ్మణ, బెస్త, కుమ్మర సంఘాలకు చెందిన మండల నాయకులు రెడ్డప్ప, రమేష్ బాబు, పైసా రెడ్డప్ప, శంకర, నాగరాజు, బాలకృష్ణ, శ్రీనివాసులు, రామాంజులు, సుబ్రహ్మణ్యం, పలువురు చేతివృత్తుల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 26 నుంచి అన్నమయ్య 52వ వర్ధంతి మహోత్సవాలు ప్రారంభం

- వర్ధంతి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తాం : ప్రోగ్రాం అధికారిని హేమలత



**రాజంపేట రూరల్ మేజర్న్యూస్ :** పద కవితా పితామహుడు శ్రీమన్ తాళ్లపాక అన్నమాచార్యుల 22వ వర్ధంతి మహోత్సవాలు ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని ప్రోగ్రాం అధికారిని హేమలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్ధంతి మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజైనా 26వ తేదీ ఉదయం 7 గంటలకు నగర సంకీర్తన, 9 గంటలకు సప్తగిరుల సంకీర్తన, గోష్టి గానం, సాయంత్రం 6:30 గంటలకు అన్నమాచార్య సంకీర్తనలు, రాత్రి 8 గంటలకు హరికథ, 27, 28వ తేదీల్లో గ్రామంలోని అన్నమాచార్యుల ధ్యాన మందిరంలో మరియు గ్రామంముఖద్వారంవద్దఉన్న 108 విగ్రహం వద్ద సాయంత్రం 6:30 నుంచి 7:30 వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంగీత సభ,రాత్రి 8 గంటలకు హరికథ కార్యక్రమం ఉంటుందన్నారు. 29వ తేదీ రాత్రి 8 గంటలకు గ్రామంలోని ధ్యాన మందిరంలో శ్రీరాముల పాదుకల నాటకం ఉంటుందని ఈకార్యక్రమాలకుప్రజలు,భక్తులుపెద్ద ఎత్తున హాజరై వర్ధంతి మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె తెలియజేశారు.

## మధ్యాహ్న భోజనం కార్మికులు వేతనాలపై డిమాండ్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్న్యూస్ :** రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం కింద 3వేల గౌరవ వేతనంతో పని చేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ డిమాండ్చేశారు. మంగళవారం ఏఐటీయూసీ కార్యాలయంలో అధ్యక్షులు సుబ్బమ్మ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ ఏరియా సహాయ కార్యదర్శి దాసరి జయచంద్ర మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న 86 వేల మంది పేద మహిళా కార్మికులకు 2019 ఫిబ్రవరిలో రూ. 2 వేల వేతనం పెంచారని అన్నారు. ఇప్పుడు ఖర్చుల దృష్టిలో ఉంచుకుని వారికి అనుకూలంగా వేతనాలు పెంచాలని ఏరియా సహాయ కార్యదర్శి జైచంద్రఅన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

